

19 వ వసంతంలోకి ...

# సూర్య

www.suryaa.com

ఏలూరు జిల్లా పశ్చిమ గోదావరి జిల్లా

సోమవారం,1 డిసెంబర్ 2025

8 పేజీలు


## నేడు జరిగే సిఎం పర్యటన

# విజయవంతం చెయ్యాలి

**- అధికారులు,ప్రజాప్రతినిధులతో ఏర్పాట్లు పరిశీలించిన మంత్రి పార్థసారథి**





**ఉంగుటూరు,మేజర్‌న్యూస్ :** ఉంగుటూరు మండలంలో సోమవారం 1వ తేదీన జరిగే ముఖ్యమంత్రి పర్యటనఏర్పాట్లను ముఖ్యమంత్రి కార్యక్రమాల సమన్వయకర్త పెందుర్తి వెంకటేశ్వరరావు, ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు,డిఐజి అశోక్ కుమార్, జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి, జిల్లా ఎస్పీ కె.ప్రతాప్ శివ కిషోర్, జిల్లా పరిషత్తు చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ, ఏపి అప్కాబ్ చైర్మన్ గన్ని వీరాంజనేయులు లతో కలిసి రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి ఏర్పాట్లను పరిశీలించారు.ఆదివారం సాయత్రం ఉంగుటూరు మండలం గొల్లగూడెం హెలిప్యాడ్,నల్లమాడు ప్రజావేదిక కేదరు సమావేశ సభాస్థలి, గోపినాథపట్నంయన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్లు లబ్ధిదారులు గృహాలను,తదితరప్రాంతాలను పరిశీలించారు. ఈసందర్భంగా మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఒకేసారి పింఛన్లు పెంపుదల చారిత్రాత్మక నిర్ణయం అని,ప్రతినెల ఒకటవ తేదీన రాష్ట్రంలో ఒక గ్రామం ఇంటింటికి వెళ్ళి పింఛన్లు పంపిణీ చెయ్యడం చంద్రబాబుకే సాధ్యం అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్ళుగా భావించి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో పరుగులు పెడుతుందని అన్నారు.గత ప్రభుత్వం వెయ్యి రూపాయలు పెంచడానికిఐదేళ్లు పట్టిందని, పనిచేసే ప్రభుత్వానికి, పనిచెయ్యని ప్రభుత్వానికి తేడాను ప్రజలు అర్థం చేసుకోవాలన్నారు.ఏ ఆదరణ లేక నిరాధారణకుగురైన వృద్ధులు, వితంతువులు దివ్యాంగులు పట్ల కూటమి ప్రభుత్వానికి మానవత్వంఉందన్నారు. గత ప్రభుత్వం హంగుఆర్భాటాలు,రంగులు మీద పెట్టిన శ్రద్ధ వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులపై పెట్టలేదని అన్నారు. దేశంలో

- తరువాయి 2లో..

## 2,59,688 మందికి ఫించన్ దారులకు

# రూ.113.63 కోట్లు పంపిణీ

**- నేడు గోపినాధపట్నంలో సిఎం చంద్రబాబుచే పెన్షన్‌లు అందజేత**



**ఏలూరు,మేజర్‌న్యూస్:** ఉంగుటూరు మండలంలోని గోపినాధపట్నం సచివాలయం నందు రాష్ట్ర ముఖ్యమంత్రి డిసెంబర్ నెల 1వ తేది సోమవారం ఎన్‌టిఆర్ భరోసా పింఛను పంపిణిలో భాగంగా హెల్త్ పెన్షన్‌ను పెన్షన్‌దారుని ఇంటివద్దనే పంపిణి చేయటం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి తెలియజేసారు. అనంతరం నల్లమాడు గ్రామము నందుప్రజావేదికకార్యక్రమము నిర్వహించడం జరుగుతుంద న్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఎన్‌టిఆర్ భరోసాపింఛను పథకం డిసెంబర్ నెల పింఛను చెల్లింపులు డిసెంబర్, 1వ తేదీ ఉదయం 7గంటలకు ప్రారంభం అవుతుందని, ఏలూరు జిల్లాలో డిసెంబర్‌నెలలో 2,59,688మంది ఫించన్ దారులకు 113.63 కోట్ల రూపాయిలు పంపిణీ చేయడం జరుగుతుందని,జిల్లాలో ఫించన్‌లు పంపిణీ 1వ తేదీన 100శాతం పంపిణీ చేయుటకుచర్యలు తీసుకొనటం జరిగిందన్నారు.అనివార్య కారణంల చేత 1వ తేదీన తీసుకోని వారికి 3వ తేదీన పంపిణీచేయబడునని,జిల్లాలో 5039 మంధిసచివాలయ, ఇతర ప్రభుత్వసిబ్బందితో పెన్షన్లపంపిణీకి ఏర్పాటుచేయడం జరిగిందన్నారు,సచివాలయ సిబ్బంది ద్వారా ఉదయం 7 గంటల నుండి పింఛను పంపిణి

- తరువాయి 2లో..

## శ్రీశైలం,తుంగభద్ర, ధవలేశ్వరం

# ప్రాజెక్టులకు రూ.400 కోట్లు

**- రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు**





**నరసాపురం రూరల్,మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలోని శ్రీశైలం, తుంగభద్ర, ధవలేశ్వరం ప్రాజెక్టుల మరమ్మతులు అభివృద్ధి పనులకు రూ.400 కోట్లు మంజూరు చేసినట్లు నీటిపారుదల శాఖ నిమ్మల రామానాయుడు తెలిపారు. ఆదివారం మండలంలోని పెదమైనవానిలంక గ్రామంలో నల్లి క్రిక్ డ్రెడ్జింగ్ పనులను ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్,తెలుగుదేశంపార్టీ ఇంచార్జ్ పొత్తూరి రామరాజుతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వైసిపి ఐదేళ్ల కాలంలో ప్రాజెక్టుల గేట్లకు కూడా మరమ్మత్తులు చేయలేదని,దాని ఫలితంగా రైతాంగం తీవ్ర నష్టాలకు గురయ్యారని అన్నారు. కూటమి అధికారంలోకి రాగానే అన్ని గేట్లకు మరమ్మత్తులకు నిధులు కేటాయించామని మంత్రి తెలిపారు.వైసిపి ఐదేళ్ల కాలం చీకటి రోజులుగా ఆయన అభివర్ణించారు.

**-రూ.10కోట్లతో నల్లి క్రిక్ డ్రెడ్జింగ్ పనులు-**ఈకార్యక్రమంలో రాష్ట్ర మత్స్యకారుల అభివృద్ధి సంస్థ కార్పొరేషన్ చైర్మన్ కొల్లు పెద్దిరాజు, ఏఎంసి చైర్మన్ జక్కం శ్రీమన్నారాయణ,నరసాపురం మండల అధ్యక్షులు వాతాడి ఉమా మహేశ్వరరావు, మొగల్తూరు మండల అధ్యక్షులు గుబ్బల నాగరాజు,ప.గో.జిల్లా అధ్యక్షురాలు శిరిగినిడి రాజ్యలక్ష్మి,ఏరియా హాస్పిటల్

- తరువాయి 2లో..

## నేడు జరిగే సిఎం పర్యటన భద్రతా ఏర్పాట్లు

# సమీక్షించిన ఐజి,జిల్లా ఎస్‌పి





**ఉంగుటూరు,మేజర్‌న్యూస్ :** ఉంగుటూరు మండలం గొల్లగూడెంలో 1వ తేదీ సోమవారం జరిగే సీఎం పర్యటన భద్రతా ఏర్పాట్లపై ఏలూరు రెంజి ఐజి జివిజి అశోక్ కుమార్,జిల్లా ఎస్పీ కె.పి.ఎస్ కిషోర్ సమీక్షించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటనను దృష్టిలో ఉంచుకుని,జిల్లా ఎస్పీ కె.ప్రతాప్ శివ కిషోర్, అడ్వాన్స్ సెక్యూరిటీ లైజనింగ్ కార్యక్రమం నిర్వహించారు.గృహాల సందర్శన మార్గాలు, కాన్వాయ్ రూట్లను స్వయంగా పర్యటించి క్షుణ్ణంగా పరిశీలించారు.పర్యటన ఎటువంటి అంతరాయం లేకుండా సాఫీగా సాగేందుకు భద్రతా ప్రణాళికను కచ్చితంగా అమలు చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.రోడ్ల వెంట బాంబ్ డిస్పోజల్ టీం,డాగ్‌స్క్వాడ్, స్పెషల్ పార్టీపోలీసులు నిరంతరతనిఖీలుచేపడుతున్నారనిఎస్పీ పేర్కొన్నారు. ఆయనతో పాటు ఎన్.సూర్య చంద్రరావు,ఏఎస్‌పి సుస్మిత,డీఎస్పీ డి.శ్రావణ్ కుమార్ పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు 2,25,132 మందికి

# రూ.97.29 కోట్ల పింఛన్ల పంపిణీ



**భీమవరం,మేజర్‌న్యూస్ :** జిల్లాలో 2,25,132 మంది లబ్ధిదారులకు రూ.97.29 కోట్ల సామాజిక పింఛన్ల పంపిణీకి సిద్ధం చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. ఎన్టీఆర్ భరోసాసామాజిక పింఛన్లను డిసెంబర్ 1వ తేదీఉదయం నుండి లబ్ధిదారులకు పంపిణీకి సచివాలయం సిబ్బందికి తగుఆదేశాలుజారీచేయడం జరిగిందన్నారు.సచివాలయం సిబ్బంది లబ్ధిదారుల ఇంటికి స్వయంగా వెళ్లి సకాలంలో పింఛన్ల పంపిణీ కార్యక్రమం పూర్తి చేయాలని ఆదేశించారు.

# పాత్రికేయులకు ఉచిత వైద్య పరీక్షలు





**– గుండె వైద్య నిపుణులు కొల్లూరు లక్ష్మణ్**

**కొయ్యలగూడెం మేజర్ న్యూస్** గుండె సంబంధిత ఆరోగ్య విషయంలో ప్రతి ఒక్కరూ శ్రద్ధ తీసుకోవాలని ప్రముఖ గుండె వైద్య నిపుణులు కొల్లూరి లక్ష్మణరావు పేర్కొన్నారు. మండల కేంద్రమైన కొయ్యలగూడెం పట్టణంలో ఉన్న ఆరోగ్య ఆసుపత్రి వద్ద ఆదివారం మండల ప్రింట్, ఎలక్ట్రానిక్ విలేకరులకు ఉచిత గుండె వైద్య పరీక్షలు నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిరోజు ప్రతిరోజు రెండు కిలోమీటర్లు వరకు నడవాలని, తీసుకునే ఆహారపు అలవాట్లలో కూడా మార్పు చేసుకోవాలని, ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అన్నారు. ప్రభుత్వానికి, ప్రజలకు, మధ్య వారధిగా పనిచేస్తున్న విలేకరుల ఆరోగ్య విషయంపై ఉచిత గుండె పరీక్షలు నిర్వహించడం జరిగిందని ఆయన తెలిపారు. ఉచిత గుండె వైద్య పరీక్షలు నిర్వహించిన డాక్టర్ లక్ష్మణ్‌ను ఏపీయూడబ్ల్యూజే ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో చిరు సత్కారాన్ని చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు పూలపల్లి కృష్ణబాబు, సెక్రటరీ సిరి బత్తుల సురేష్, గెలం దుర్గాప్రసాద్, మన్నిటి సాయి బాబా,అరుణ్ కుమార్, బొబ్బర్ కిషోర్,షేక్ అలీమ్, చిటికెన రమేష్, మన్నే దుర్గబాబు, శ్రీహరి, సీతారామరాజు తదితరులు పాల్గొన్నారు.

## తోలేటి రామ్‌క్రిషన్ పుట్టినరోజు వేడుకలో పాల్గొన్న మురళీకృష్ణంరాజు



**కాకినాడ/ప్రత్తిపాడు,మేజర్‌న్యూస్ :** ప్రత్తిపాడు మండలం ప్రత్తిపాడు మురళిరాజు గెస్ట్ హౌస్ దగ్గర జరుగుచున్న ఒమ్మంగి గ్రామానికి చెందిన తోలేటి శేఖర్ కుమారుడు రామ్ క్రిషన్ మొదటి పుట్టినరోజు వేడుకకు ప్రత్తిపాడు నియోజకవర్గ వైయస్సార్ సిపి నాయకులు & నరసాపురం పార్లమెంటరీ పరిశీలకులు & ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ముదునూరి మురళీకృష్ణంరాజు హాజరై రామ్ క్రిషన్ తో కేక్ కటింగ్ చేయించి, జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి రామ్ క్రిషన్ ని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ముదునూరి సీతారామ రాజు, వైస్సార్సీపీ సీనియర్ నాయకులు గంట గంగబాబు, గంట లచ్చబాబు (బుజ్జి), నార్లంక వెంకన్నబాబు, మెత్తన వీరబాబు, ముమ్మిడి వీరబాబు, సుంకర తమ్మారావు, ఎంపీటీసీ నానిపల్లి చంటి, కోలా తాతబాబు, బొల్లు నాగేశ్వరరావు, జువ్వల దొరబాబు, పోకనాటి వెంకటేశ్వరరావు, నల్ల వెంకటేష్, కోలా సూరిబాబు,దోమలంకబాబ్జి,ముఖ్యనాయకులు పాల్గొన్నారు.

## డిసెంబర్ 2న డా.బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లాకు మంద కృష్ణ మాదిగ రాక



**అమలాపురం, మేజర్ న్యూస్ :** పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా పర్యటన సందర్భంగా డిసెంబర్ 2వ తేదీన అమలాపురం ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు గంపల సత్యప్రసాద్ మాదిగ గంపల దుర్గాప్రసాద్ మాదిగ లకుమారులు విజయ్, వినయ్ ల వివాహ రెసెప్షన్‌కు విచ్చేయుచున్నారు కాబట్టి ఉదయం 9 గంటలకు జిల్లాలో ఉన్న 7 నియోజకవర్గాల నుండి ఇంచార్జిలు బాధ్యతలను తీసుకుని ప్రతి మండలం నుండి 2 వాహనాలు తప్పనిసరిగా కార్యక్రమానికి వెళ్ళుటకు రావులపాలెం కోనసీమ ముఖ ద్వారం వద్దకు రావాలని, మంద కృష్ణ మాదిగ గారి పర్యటనను విజయవంతం చెయ్యాలని ఎం.ఆర్.పి.ఎస్ జిల్లా ఉపాధ్యక్షులు కొమ్మర రాఘవ మాదిగ పిలుపునిచ్చారు. 2వ తేదీన మంద కృష్ణ మాదిగ పర్యటనకు జిల్లాలో ఉన్న ప్రతి ఒక్క ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ నాయకుడు ప్రతి ఒక్కరు కార్యక్రమం ను విజయవంతం చెయ్యాలని కోరుతూ తప్పనిసరిగా డ్రెస్ కోడ్ పాటించాలని అన్నారు. కొత్తపేట నియోజకవర్గంలో అన్ని గ్రామాల ఎం.ఆర్.పి.ఎస్ నాయకులు, కార్యకర్తలు అందరూ కదిలి రావాలని కోరారు. వివాహ కార్యక్రమం అయిన వెంటనే 3 జిల్లాల ముఖ్య నాయకులతో సమావేశం ఉంటుంది కాబట్టి అందరూ కార్యక్రమానికి తప్పనిసరిగా హాజరువ్వాలని కోరారు.

## కామేశ్వరరావుకు విద్యుత్ ఉద్యోగుల ఘన నివాళి



**కాకినాడ,మేజర్‌న్యూస్ :** విద్యుత్ ఉద్యోగులు, కార్మికుల హక్కులు, అధికారాలు, ప్రయోజనాలు, సంక్షేమం కోసం జీవితాన్నే త్యాగం చేసిన మహనీయుడు ఎస్.ఏ.ఎస్.కామేశ్వరరావు అని విద్యుత్‌శాఖ డిఈ ఎన్.ఉదయ్ భాస్కర్ పేర్కొన్నారు. కాకినాడలో విద్యుత్‌శాఖ డీఈ కార్యాలయంలో విద్యుత్ ఉద్యోగులు,కార్మికుల ఉద్యమ నాయకుడు ఎస్.ఏ.ఎస్. కామేశ్వరరావు 52వ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విద్యుత్‌ఉద్యోగులసంఘం నాయకులు కె.జాన్ వెస్లీ అధ్యక్షత వహించగా, ముఖ్యఅతిథిగా విద్యుత్ శాఖ డిఈ ఎన్ ఉదయ్ భాస్కర్, విశిష్ట అతిథులుగా టౌన్-1 ఏడి వీరభద్రరావు, రూరల్ ఏడి మురళి తదితరులు పాల్గొని కామేశ్వరరావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు ఉద్యోగ,కార్మిక సంఘాల నాయకులు మాట్లాడుతూ విద్యుత్తు ఉద్యోగుల అభివృద్ధికై కామేశ్వరరావు చేసిన సేవలను కొనియాడారు. అనంతరం అతిథులు మాట్లాడుతూ కేవలం 35 ఏళ్ల జీవితకాలంలో తరతరాల విద్యుత్ ఉద్యోగుల శ్రేయస్సును, సంక్షేమాన్ని అందజేసిన ఘనత కామేశ్వరరావుదే అన్నారు. విద్యుత్తు ఉద్యోగుల ఐక్యతను చాటి చెప్పి వారి కోసం తన జీవితాన్ని అగ్నికి ఆహుతి చేసుకున్న కామేశ్వరరావు ఆశయాల సాధన దిశగా విద్యుత్ ఉద్యోగులు ముందుకు సాగాలన్నారు. దేశ చరిత్రలో ఏ ప్రభుత్వ రంగానికి దక్కని గౌరవాన్ని ఐక్యతను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎలక్ట్రికల్ బోర్డ్ ద్వారా చాటి చెప్పిన ఎస్.ఏ.ఎస్. కామేశ్వరరావు లాంటి ఉద్యమ పటిమ కలిగిన ఉద్యోగులు ఇక పుట్టరని పేర్కొన్నారు. అనంతరం పేదలకు దుప్పట్లు పంపిణీ చేసి,అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ ఉద్యోగుల సంఘం సెక్రటరీ పిల్లి నాగేంద్ర, ఎం.హరిబాబు, వీరబాబు, చలం,రమణ,జి.శ్రీనివాస్, రాజు,విద్యుత్‌శాఖ ఏఈ సునీల్ కుమార్, పెన్షనర్ల అసోసియేషన్ అధ్యక్షుడు ఎం.నాగేశ్వరరావు, అన్ని అసోసియేషన్ల అధ్యక్ష, కార్యదర్శులు, విద్యుత్ శాఖ ఉద్యోగులు, కాంట్రాక్టు కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు జరిగే సిఎం పర్యటన విజయవంతం చెయ్యాలి

**మొదటిపేజి తరువాయి**

ఏ రాష్ట్రంలోనూలేని విధంగా అత్యధికంగా పింఛన్లు అందిస్తున్న ఏకైక రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ మాత్రమేనన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నిరుపేదలు ఇంటికి స్వయంగా వెళ్ళి పింఛన్లు సొమ్మును అందించి, వారి ఆర్థిక, ఆరోగ్య పరిస్థితులు అడిగి తెలుసుకుంటున్నారని అన్నారు. జిల్లా కలెక్టరు కె.వెట్రి సెల్వి మాట్లాడుతూ ఉంగుటూరు మండలం రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటనకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసామన్నారు. గోపినాథపట్నం యన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్లు లబ్ధిదారులు గృహాలకు ముఖ్యమంత్రి స్వయంగా వెళ్ళి పింఛన్లు పంపిణీ కార్యక్రమాన్ని సిద్ధం చేశామని అన్నారు. పర్యటన పూర్తి అయ్యేంతవరకు వివిధశాఖల అధికారులకు ప్రత్యేక విధులు కేటాయించామని, సమర్థవంతంగా నిర్వహించేందుకు అధికారులు ఇప్పటికే క్షేత్రస్థాయిలో నిమగ్నమై ఉన్నారన్నారు. శాసనసభ్యులు పత్సమట్ల ధర్మరాజు మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేనివిధంగా మన రాష్ట్రంలో అత్యధిక పింఛను అందిస్తున్న ఘనత కూటమి ప్రభుత్వానిదే అని, ముఖ్యమంత్రి చంద్రబాబు స్వయంగా ఇంటింటికి వెళ్ళి పింఛన్లు అందజేయటం ఏ ముఖ్యమంత్రి చెయ్యలేదని అన్నారు. జిల్లా ఇంచార్చి మంత్రి నాదెండ్ల మనోహర్, రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి,పార్లమెంటు సభ్యులు పుట్టా మహేష్ కుమార్ జిల్లా అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు. ఏపీ అప్కాబ్ చైర్మన్ గన్ని వీరాంజనేయులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి జిల్లా మౌలిక సదుపాయాలు, ఆక్వా రైతులు, కొల్లేరు సమస్యలను దృష్టికి తీసుకొస్తామన్నారు. కూటమి ప్రభుత్వం మూడు పార్టీ నాయకులు కలిసికట్టుగా సంక్షేమం, అభివృద్ధి కృషి చేస్తున్నామని అన్నారు. ఈ పరిశీలన కార్యక్రమంలో జిల్లా జాయింటు కలెక్టరు యం.జె.అభిషేక్ గౌడ, ముఖ్యమంత్రి కార్యాలయ భద్రతా అధికారులు, ఏఎస్పీలు నక్కా పూర్ణ చంద్రరావు,ఆర్.సుస్మిత,మాజీ శాసనసభ్యులు ఘంటా మురళీ రామకృష్ణ,ఆర్డీవో యం.అచ్యుత అంబరీష్,డిఎస్పీలు,జిల్లా, మండల వివిధ శాఖల అధికారులు, కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## 2,59,688 మందికి ఫించన్ దారులకు రూ.113.63 కోట్లు పంపిణీ

**మొదటిపేజి తరువాయి**

జరిగే విధముగా చర్యలు తీసుకోవాలని,పింఛను పొందేందుకు పింఛను దారులు వారి సంబంధిత ఇళ్లలో అందుబాటులో ఉండేలా ముందస్తు సమాచారం అందించాలని జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్‌ను ఆదేశించడం జరిగిందని కలెక్టర్ వెట్రిసెల్వి తెలిపారు.

## శ్రీశైలం,తుంగభద్ర, ధవలేశ్వరం ప్రాజెక్టులకు రూ.400 కోట్లు

**మొదటిపేజి తరువాయి**

డైరెక్టర్ సంకరపు వెంకటేశ్వర్లు,స్థానిక టిడిపి అధ్యక్షులు తిరుమాని వి.వి.డి ప్రసాద్,తిరుమాని అర్జునరావు,సంకరపు వర కుమార్, బొర్రా చిన్నాయమ్మ,తాడివాడ రమేష్, నాగిడి రాంబాబు,కూటమి నాయకులు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## కార్యకర్తలే టీడీపీ బలం

**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** కార్యకర్తలే తెలుగుదేశం పార్టీకి నిజమైన బలం అని టీడీపీ యువనాయకుడు బండారు సంజీవ్ అన్నారు. ఆత్రేయపురం మండలం, పేరవరం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్త కోట లక్ష్మణరావు ఇటీవల ప్రమాదవశాత్తు మృతి చెందడంతో ఆదివారం మృతుడి కుటుంబ సభ్యులును కలిసి తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేశారు. కార్యకర్త కుటుంబానికి అండగా నిలుస్తూ, మృతుడి భార్య విజయ లక్ష్మీకి యువ నాయకుడు బండారు సంజీవ్ రూ.5 లక్షల ఇన్సూరెన్స్ చెక్కును గ్రామంలోని వారి స్వగృహంలో అందజేశారు ఈ సందర్భంగా బండారు సంజీవ్ మాట్లాడుతూ టీడీపీ బలోపేతానికి కృషి చేసే కార్యకర్తలే పార్టీకి నిజమైన బలం అన్నారు.

వారి కష్టం, నిబద్ధతను తెలుగుదేశం పార్టీ ఎప్పుడూ మరవదు అని అన్నారు. ఆయన కుటుంబానికి పార్టీ తరఫున అన్ని విధాలా సహాయం అందిస్తామని హామీ ఇచ్చారు. ఆయన వెంట మండల టిడిపి అధ్యక్షులు కూసం పూడి రామకృష్ణం రాజు, రాష్ట్ర టిఎన్‌టియుసి కార్యనిర్వాహక కార్యదర్శి ముల్ల పూడి భాస్కరరావు, బీసీ నాయకులు చిటికెన సత్యనారాయణ, స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జిల్లాలోని రైతాంగ సమస్యలపై దృష్టి సారించాలి



– ముఖ్యమంత్రికి ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం బహిరంగ లేఖ

**ఏలూరు,మేజర్‌న్యూస్ :** జిల్లాకు వస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జిల్లాలోని రైతాంగ సమస్యలపై దృష్టి సారించాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఏలూరు జిల్లా కమిటీ బహిరంగ లేఖలో కోరింది.ఆదివారం ఏలూరు అన్నే భవనంలో బహిరంగ లేఖను ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కట్టా భాస్కరరావు, కె.శ్రీనివాస్ విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెదవేగి ఆయిల్ ఫెడ్ కర్మాగారం ప్రైవేటీకరణ ఆపాలని, ఈ కర్మాగారం స్థానంలో కొత్తగా మరో ఆయిల్ ఫెడ్ కర్మాగారం నిర్మించాలని కోరారు. చింతలపూడి ఎత్తిపోతల పథకం పనులు సాగడం లేదని,చింతలపూడి ఎత్తిపోతల ద్వారా సాగునీరు వస్తుందని మెట్ట ప్రాంత రైతులు ఎదురుచూస్తున్నారని చెప్పారు. చింతలపూడి ఎత్తిపోతల పథకం పనులు పూర్తి చేసేందుకు తగిన నిధులు కేటాయించాలని కోరారు. చింతలపూడి ఎత్తిపోతల పథకం పనులు పూర్తి చేసి మెట్ట ప్రాంత రైతాంగానికి సాగునీరు అందించాలన్నారు. ఈ పథకంలో భూములు కోల్పోతున్న రైతాంగానికి ప్రైవేటు మార్కెట్ విలువ ప్రకారం పరిహారం చెల్లించి ఆదుకోవాలన్నారు. ఖమ్మం నుండి దేవరపల్లి వరకు నిర్మిస్తున్న గ్రీన్ ఫీల్డ్ హైవేకు సర్వీస్ రోడ్లు ప్రొవిజన్ కల్పించేలా కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి చేయాలన్నారు. సర్వీస్ రోడ్లు లేకపోవడం వలన రైతాంగం అనేక ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. గ్రీన్ ఫీల్డ్ హైవేకు సర్వీస్ రోడ్ల నిర్మాణం చేయాలని డిమాండ్ చేశారు. తుఫాన్ నేపథ్యంలో తేమశాతం నిబంధనలు సడలించి కల్లాల్లో ఉన్న ధాన్యాన్ని మిల్లులకు తరలించాలని కోరారు. కొల్లేరును 5నుండి 3వ కాంటూరుకు కుదించాలన్నారు.ఏజెన్సీ ప్రాంతంలోని పత్తి కొనుగోలుకు చర్యలు చేపట్టాలన్నారు. తాడిపూడి ఎత్తిపోతల పథకం కాలువ పనులు పూర్తి చేసి ఏలూరు జిల్లా పరిధిలోని ద్వారకాతిరుమల మండలం, దెందులూరు నియోజకవర్గం లోని మెట్ట ప్రాంతానికి సాగునీరు అందించాలన్నారు. కౌలు రైతులకు అన్నదాత సుఖీభవ పథకం అమలు చేసి ప్రతి కౌలు రైతుకు రాష్ట్ర ప్రభుత్వం రూ.20వేలు అందించాలన్నారు. జిల్లాలోని రైతాంగ సమస్యల పరిష్కారానికి జిల్లాకు వస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి తగు చర్యలకు ఆదేశించాలని విజ్ఞప్తి చేశారు.

# ఏజెన్సీలో నేతాజీ ఆసుపత్రి వైద్య సేవలు అభినందనీయం






**కుకునూర్,మేజర్‌న్యూస్ :** భద్రాచలం ఏజెన్సీ ఏరియాలో అడ్వాన్సుడ్ వైద్య సేవలను ప్రవేశపెట్టిన నేతాజీ హాస్పిటల్ నిర్వాహకులను, వైద్యులకు అభినందనీయులని కుక్కునూరు ఉపసర్పంచ్ పిచుక రాజు అన్నారు. ఆ ఆసుపత్రి ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని శ్లోక కాన్సెప్ట్ స్కూల్‌లో జరిగిన వైద్య శిబిరంను వైద్యులతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్జరీలలో లాప్రోస్కోపిక్, ఆర్థోపెడిక్ లలో అత్యాధునిక పరికరాలతో క్లిష్టమైన ఆపరేషన్‌లు చేయటం అభినందనీయమని అన్నారు. పేద ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఇటువంటి బృహత్తర కార్యక్రమాన్ని చేపట్టిన నేతాజీ హాస్పిటల్ నిర్వాహకులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం, లాప్రోస్కోపిక్ సర్జన్ డాక్టర్ శ్రీనివాసరావు గద్దం,ఆర్థోపెడిక్ సర్జన్ హేమంత్ కాకర్ల మాట్లాడుతూ, ఏజెన్సీ ప్రాంతంలోని నిరుపేద ప్రజలకు సైతం కార్పొరేట్ స్థాయి వైద్య సేవలను అందుబాటులోకి తీసుకురావాలనే లక్ష్యంతో, ఆధునాతన వైద్య సదుపాయాలతో భద్రాచలం పట్టణంలో నేతాజీ హాస్పిటల్‌ను స్థాపించినట్లు తెలిపారు. మోకాళ్ళ కీళ్ల మార్పిడి ,ఇతర ఎముకల చికిత్సలు అందుబాటులో ఉన్నాయన్నారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో సుమారు 150మందికి ఉచితంగా షుగర్, మోఖాలు నొప్పులు, కీళ్ల నొప్పులు,వెరికోస్ వైన్స్ తదితర పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ జక్కిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మల్లంపాటి నర్సింహారెడ్డి ,జనసేన మండల అధ్యక్షుడు ములిశెట్టి యుగంధర్ , బీజేపీ నాయకులూ వాడపల్లి లక్ష్మణ చార్యులు,ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# దోపిడీ లేని సమాజాన్ని నిర్మించడమే లక్ష్యం




– సిఐటియు రాష్ట్ర కార్యదర్శి కె.ఉమామహేశ్వరరావు

**పెనుగొండ,మేజర్ న్యూస్:** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దేశంలో ఉద్యోగులు ,కార్మికులు, కష్టజీవుల కష్టాన్ని కార్పోరేట్ల కు దోచిపెట్టే విధానాలను అమలు చేస్తున్నారని సిఐటియు రాష్ట్ర కార్యదర్శి కె.ఉమామహేశ్వరరావు అన్నారు. సిఐటియు పశ్చిమగోదావరి జిల్లా 13వ మహాసభ లో ఆదివారం ఆయన పాల్గొని మాట్లాడారు. సిఐటియు 1971లో ఆవిర్భవించిన తర్వాత కార్మిక వర్గ పోరాటాలను నిర్వహిస్తూ వస్తున్నదని అన్నారు. సిఐటియుకి రెండు లక్ష్యాలు ఉన్నాయని ఒకటి కార్మిక వర్గ ఐక్యత, వేతనాలు పనిగంటలు చట్టాల అమలు కోసం పోరాటాలు చేయడం రెండవది దోపిడీ లేని సమాజాన్ని నిర్మించడం లక్ష్యంగా చేసుకుని దేశంలో పని చేస్తుందని అన్నారు. అనేక పోరాటాల ద్వారా సాధించుకున్న హక్కులను చట్టాలను కాలరాస్తూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఏకపక్షంగా నిర్ణయాలు చేస్తున్నాయని వీటికి ప్రతిఘటన తప్ప మరో మార్గం లేదని అన్నారు.మహాసభలో ఆక్వా రంగాన్ని అభివృద్ధి చేయాలని భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ బోర్డు ద్వారా సంక్షేమ పథకాలు అమలు చేయాలని స్కీం వర్కర్లకు వేతనాలు పెంచాలని పి ఫోర్ విధానాన్ని రద్దు చేయాలని విశాఖ ఉక్కు విద్యుత్తును ప్రభుత్వమే నిర్వహించాలని మహాసభ తీర్మానాలను ఆమోదించింది. కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కే క్రాంతి బాబు,అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం జిల్లా నాయకురాలు కే పద్మజ మహాసభలో పాల్గొని సౌహార్ద సందేశాలు అందించారు.

మహాసభలో భవిష్యత్తు కర్తవ్యాలను కే రాజా రామ్మోహన్ రాయ్ వివరించారు. జెవిన్సి గోపాలం, బి వాసుదేవరావు, కర్రీ నాగేశ్వరరావు, పివి ప్రతాప్,ఎం ఆంజనేయులు,ఎం త్రిమూర్తులు, డి కళ్యాణి, తెలగంశెట్టి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## మానవత స్వచ్ఛంధ సేవా సంస్థ సమావేశం



**జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్ :** మానవత స్వచ్ఛంధ సేవా సంస్థ అధ్యక్షులు అల్లూరి రామకృష్ణ ఆధ్వర్యంలో గుర్వాయిగూడెంలో వున్న మానవత కమ్యూనిటీ హాల్ నందు ఆదివారం నెలవారీ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి అల్లూరి శ్రీను ముఖ్య అతిథులుగా విచ్చేశారు. ఈసందర్భంగా అల్లూరిశ్రీను మాట్లాడుతూ, కమ్యూనిటీ హాల్‌కి ఏసీ సమకూరుస్తానని తెలిపారు. ఈ సందర్భంగా మానవత సేవా సంస్థ తరపున అల్లూరి శ్రీను కి సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సెంట్రల్ కమిటీ కన్వీనర్ త్రిపుర రమేష్, కార్యవర్గ సభ్యులు తన్వీర్ రామకృష్ణ,దల్లి అప్పలరెడ్డి,బేతా రమేష్,రిజియన్ చైర్మన్ దల్లి రామాంజనేయరెడ్డి,పల్లి వెంకటరెడ్డి,ఆత్మీయ సహకార కమిటీ అధ్యక్షులు గద్దె సత్యనారాయణ,కమిటీ సభ్యులు వెంకన్న బాబు,ఆశీర్వాదమ్, మానవత సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా దివంగత మేడవరపు అశోక్ 66వ జయంతి వేడుకలు



**కామవరపుకోట, మేజర్ న్యూస్:** చింతలపూడి మాజీ ఏఎంసీ ఛైర్మన్, వైసీపీ సీనియర్ నాయకులు దివంగత మేడవరపు అశోక్‌బాబు 66వ జయంతి వేడుకలు ఆదివారం ఉదయం స్థానిక చౌతనా సెంటర్లో మండల వైసీపీ నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. జడ్పీటీసీ కడిమి రమేష్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పార్టీ నాయకులు కేక్ కట్ చేసి అశోక్‌కు ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో మిడతా రమేష్, ఎంపీటీసీలు అంజిరెడ్డి, గంగుల కడియాలు, పోలిమెట్ల ప్రశాంత్, సర్పంచ్‌లు కొత్తపల్లి రజనీ శ్రీనివాస్, పార్టీ సీనియర్ నాయకులు వేముల సాయిబాబు, అల్లూరి పెద్దిరాజు,అడ్డరోడ్డు ఏసు, యెన్నా కృష్ణారెడ్డి, రఘుపతిరెడ్డి, చుక్కుల్ల కొండ, ఆకుల అప్పారావు, వార్డు మెంబర్లు ఘంటా భాస్కరరావు,ప్రశాంతి, సాయిన అంజనాదేవి, ప్రభాకర్ రావు, సుబ్బు యాదవ్, ప్రశాంత్, నిట్టా రోహిత్, అడవికొట్టు దుర్గారావు, తుమ్మలపల్లి శ్రీనివాసరావు, ములకాల రాంబాబు, మెడంకి చిన్న, ఆరుమళ్ల ధర్మ పాల్గొన్నారు.

## దిత్వా తుఫాను పట్ల అప్రమత్తంగా ఉండాలి : ఎంఏవో భవాని



**ఆగిరిపల్లి,మేజర్‌న్యూస్:** దిత్వాతుఫాను హెచ్చరికల నేపథ్యం భారీ వర్షాల హెచ్చరికల కారణంగా రైతులు ఎవ్వరూ మరో మూడు రోజులపాటు వరికోతలు కోయవద్దని మండల వ్యవసాయాధికారి జె భవాని ఒక ప్రకటనలో తెలిపారు.ఆదివారం ఎంఏవో మాట్లాడుతూ రైతులందరూ వరి కోతలు కోసి ఉంటే ధాన్యాన్ని టార్పాలిన్లతో కప్పి ఉంచుకోవాలని, రైతులందరూ అప్రమత్తంగా ఉండి,ఇప్పటికే వరి కోత కోసి పనల మీద ఉన్నవాటిని కుప్పలు వేయాలని,రైతు సేవా కేంద్రం ఇంచార్జి లు అందరూ గ్రామాలలో రైతులందరినీ కలిసి క్షేత్ర స్థాయి పర్యటన చేసి రైతులను అప్రమత్తం చేస్తున్నారని అన్నారు.పంట నూర్పిన వారు రైతుసేవా కేంద్రాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా రైతులు తమ ధాన్యాన్ని మిల్లులకు తరలించాలని, ధాన్యం కొనుగోలు కేంద్రాలు అన్నివేళలాఅందుబాటులో వుంటాయని, ధాన్యం కొనుగోలు కేంద్రాలలో టార్పాలిన్లు అందుబాటులో ఉన్నాయని వరి కోసి రాశులపై వున్నా రైతులు టార్పాలిన్లును ఉపయోగిం చుకోవాలనిపేర్కొన్నారు.

# వై యన్ కళాశాలలో ప్రారంభమైన మెన్ వాలీబాల్ పోటీలు





నరసాపురం,మేజర్ న్యూస్ : స్థానిక శ్రీ వై ఎన్ కళాశాల శారీరక విద్య విభాగం ఆధ్వర్యంలో ఆదికవి నన్నయ విశ్వ విద్యాలయ పరిధిలో అంతర కళాశాలల పురుషుల వాలీబాల్ పోటీలు ఆదివారంఘనంగా ప్రారంభమైనవి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ అందే రామ సతీష్ పోటీలను ప్రారంభించి మాట్లాడుతూ ప్రతీ విద్యార్థి విద్యతో పాటు ఆటలు కూడా ఆడాలని,అప్పుడే మానసిక వికాసంతో పాటు శారీరక ధృఢత్వం కలిగి ఎటువంటి పోటీ పరీక్షలకైన సిద్ధంగా ఉండి వచ్చిన అవకాశాలను అందిపుచ్చుకోవచ్చని అన్నారు.ఈ పోటీలలో గెలుపు ఓటమి అనేది కేవలం యాదృచ్ఛికాలని, వాటి గురించి ఆలోచించకుండా క్రీడా స్ఫూర్తి కలిగి ఉండడమే మన గెలుపని' విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. వివిధ కళాశాలల నుండి మొత్తం 26 జట్లు విచ్చేశారు.

ఈ పోటీలను నిర్వహించేందుకు విశ్వ విద్యాలయం నుండి పరిశీలకులుగా డా.ఎస్.వి.ఎల్.జి. వర్మ, డా.జి.పవన్ కుమార్ రాజు, ఎన్.యువరాజు విచ్చేశారు.ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ చింతపల్లి కనకారావు అధ్యక్షత వహించగా, కళాశాల గవర్నింగ్ బాడీ సభ్యులు డా.కె.ఎస్.పి. నారాయణ వర్మ, పి.జి. డైరెక్టర్ డా.ఎన్.చింతారావు, హెచ్.ఆర్.డి. డైరెక్టర్ ప్రొఫెసర్ చినమిల్లి శ్రీనివాస్, బి. ఎడ్. ప్రిన్సిపల్ డాక్టర్ పి.శాంతి,చింతా సోమేశ్వరి, ద్వారా నీలిమభీమవరం డి.ఎన్.ఆర్. కళాశాల పి.డి.నరసింహరాజు, కళాశాల విశ్రాంత పి.డి. కోటిపల్లి కన్నబాబు,జె.సునీల్, ప్రస్తుత పి.డి.కె.నాగ భూషణం నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్ల అభివృద్ధికి డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజు కృషి



**పాలకోడేరు, మేజర్‌న్యూస్:** ఉండి నియోజకవర్గంలో రోడ్ల అభివృద్ధికి డిప్యూటీ స్పీకర్, ఉండి ఎమ్మెల్యే కనుమూరి రఘు రామ కృష్ణంరాజు కృషి వలనే గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయని ఎంపిపి భూపతిరాజు సత్యనారాయణరాజు (చంటిరాజు) అన్నారు. ఆదివారం పెన్నడ అగ్రహారంలో మండల పరిషత్ నిధులు రూ.5 లక్షలతో పుంత రోడ్డు ను గ్రావెల్ రోడ్లుగా నిర్మాణానికి ఆయన శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు కూటమి ప్రభుత్వం వచ్చాక నియోజకవర్గంలోనే అన్ని మండలాల గ్రామాల్లో సిసి రోడ్లు డ్రైనేజీ పంటకాలువల ప్రక్షాళన వంటి అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు రఘు రామ కృష్ణంరాజు సహకారంతో అభివృద్ధి చేస్తున్నారని అన్నారు.గ్రామాల్ని అభివృద్ధి చేస్తున్న రఘు రామా కృష్ణంరాజు వెంటే ఉండి ఆయనకు అన్ని విధాల అండదండలుగా ఉంటామని అన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ చిల్లా అనూష సత్యనారాయణ ఏంపిటిసిలు ఆధాడ లక్ష్మీ తులసి పెద వెంకటస్వామి వార్డు సభ్యులు బ్రహ్మాజీ రైతులు నాగరాజు వర్మ కూటమి నాయకులు పాల్గొన్నారు.

## దిత్వా తుఫాన్ పట్ల అప్రమత్తంగా ఉండాలి



**జంగారెడ్డిగూడెం,మేజర్‌న్యూస్:** దిత్వాతుఫాన్‌కి సంబంధించి రైతులని అప్రమత్తం చేయడానికి ఆర్డిఓ వెంకటరమణ,ఎమ్మార్వో స్లీవా జోజి,మండల వ్యవసాయ అధికారి లక్కవరంపంగిడిగూడెం పేరంపేట గురువాయి గూడెం తెక్కినవారిగూడెం గ్రామాలు సందర్శించడం జరిగింది.రైతులకి తుఫాను ద్వారా వచ్చే తీసుకోవలసిన జాగ్రత్తలు తెలియజేయడంజరిగింది.కోతలు ఆపివేయాలని కళ్ళల్లో ఉన్న ధాన్యాన్ని సంచుల్లో ఓపిడి చేసుకొని జాగ్రత్తగా సురక్షితమైన ప్రాంతాల్లో పెట్టుకోవాలని. తగు తేమ శాతం ఉన్న ధాన్యాన్ని వెంటనే మిల్లుకి పంపించాలని సంబంధిత రైతుసేవకేంద్ర సిబ్బందికి సూచనలు ఇచ్చారు.

# నేడు పట్టణంలో యూత్ క్రిస్మస్ వేడుక



**నర్సాపురం,మేజర్ న్యూస్:** నేటి నుండి డిసెంబర్ నెల ప్రారంభమయ్యింది. ప్రపంచవ్యాప్తంగా ఉన్న క్రైస్తవులు భక్తిశ్రద్ధలతో క్రిస్మస్ వేడుకలు నిర్వహిస్తూ ఉంటారు. డిసెంబర్ 1 నుండి 31వ తేదీ వరకు ఏసుక్రీస్తు పుట్టినరోజుగా గుర్తించి నెల పొడవునా ఏదో ఒక చోట క్రిస్మస్ వేడుక నిర్వహిస్తూనే ఉంటారు. యూత్, మహిళలు, పాస్టర్లు, పెద్దల క్రిస్మస్ లు జరుగుతూనే ఉంటాయి. పట్టణంలోని రెండవ వార్డు చలవపేటలో సోమవారం సాయంత్రం 6 గంటల నుండి యూత్ క్రిస్మస్ వేడుక పట్టణ స్థాయిలో నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి పట్టణ ప్రముఖులతో పాటు, అంతర్జాతీయ ప్రసంగీకులు కిరణ్ పాల్ హాజరవుతారని నిర్వాహకులు తెలిపారు.

# నేడు ప.గో.జిల్లా వ్యాప్తంగా పిజిఆర్ఎస్

**– మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను సద్వినియోగం చేసుకోవాలి**



**భీమవరం,మేజర్ న్యూస్ :** ప్రజా సమస్యల పరిష్కారానికి మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. అర్జీదారులు దాఖలు చేసిన తమ అర్జీలు ఇప్పటికీ పరిష్కారం కాకపోయినా లేదా తమ ఫిర్యాదులకు సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి 1100 నంబర్‌కు కాల్ చేయవచ్చునన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించి వాటిని పరిష్కరించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థను సోమవారం డిసెంబర్ 1న కలెక్టరేట్‌లో నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు.అర్జీదారులు వారి అర్జీలు నమోదు చేసుకోవడానికి మీ కోసం ap.gov.in వెబ్సైట్ నందు వారి అర్జీలు నమోదు చేసుకోవచ్చును.

ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ అర్జీల స్వీకరణ కార్యక్రమాన్ని జిల్లా కేంద్రంతో పాటు డివిజన్, మండల,మున్సిపల్ స్థాయిలో కూడా నిర్వహిస్తామన్నారు.అర్జీదారులు ఈ విషయాన్ని గమనించి తమ ఫిర్యాదులను సమీపంలోని డివిజన్,మండల కార్యాలయాలు లేదా మున్సిపల్ కార్యాలయాలలో కూడా సమర్పించు కోవచ్చునన్నారు.

ప్రజలు ఈ విషయాన్ని గుర్తించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

## నేడు జిల్లాలో యధావిధిగా ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ

**ఏలూరు,మేజర్‌న్యూస్ :** జిల్లాలో డిసెంబర్,1వ తేదీన ప్రజా ఫిర్యాదుల పరిష్కారవ్యవస్థ కార్యక్రమం యధావిధిగా జరుగుతుందని జిల్లా రెవిన్యూ అధికారి వి.విశ్వేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. 1వ తేదీ సోమవారం రాష్ట్ర ముఖ్యమంత్రి జిల్లాలో పర్యటించనున్న దృష్ట్యా జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి ,జాయింట్ కలెక్టర్ అభిషేక్ గౌడ, వివిధ శాఖల జిల్లా అధికారులు జిల్లా కలెక్టరేట్ లో జరగనున్న ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ కార్యక్రమంలో అందుబాటులో ఉండరని జిల్లా రెవిన్యూ అధికారి చెప్పారు.1వ తేదీ సోమవారం జిల్లా కలెక్టరేట్లో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ కార్యక్రమం యధావిధిగా నిర్వహించడం జరుగుతుందని,జిల్లా రెవిన్యూ అధికారి,వివిధ శాఖల అధికారులు ప్రజలనుండి వినతులు స్వీకరిస్తారని ఆయన తెలియజేసారు.

## కోరుకొండ కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే బాలరాజు



**జీలుగుమిల్లి,మేజర్‌న్యూస్ :** జీలుగుమిల్లి గ్రామానికి చెందిన వర్తక వ్యాపారస్తులు ఆర్యవైశ్య సంఘం ప్రతినిధి కోరుకొండ రామకృష్ణ భార్య జయలక్ష్మి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఆదివారం కోరుకొండ రామకృష్ణ నివాసానికి పోలవరం శాసనసభ్యులు బాలరాజు, ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా జనసేన కార్యదర్శి గడ్డమణుగు రవికుమార్ తో కలిసి వెళ్లి జయలక్ష్మి చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను కలసి పరామర్శించి ధైర్యం చెప్పారు. ఇటువంటి సమయంలో ధైర్యంగా ఉండాలని కోరుకొండ రామకృష్ణను ఓదార్చరు. తామంతా అండగా ఉంటామని ఎమ్మెల్యే బాలరాజు ధైర్యం చెప్పారు. తమ ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.వీరితోపాటు జనసేన మండల ప్రెసిడెంట్ పసుపులేటి రాము, కోరుకొండ సూరిబాబు, కోరుకొండ రంగబాబు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైసిపి సభ్యుల కుటుంబాలను పరామర్శించిన మాజీ మంత్రి 'చెరుకూవాడ '



**పెనుమంట్ర, మేజర్ న్యూస్ :** పెనుమంట్ర మండలంలోని నెగ్గిపూడి మార్టేరు వనంపల్లి వెలగలేరు గ్రామాల్లో ఇటీవల మృతి చెందిన వైఎస్ఆర్సిపి కుటుంబ సభ్యులు అయిన అల్లం సత్యనారాయణ రెడ్డి 64, జక్కం బాబు 54 నెగ్గిపూడి, గుడిమెట్ల సత్యనారాయణ రెడ్డి 94, మార్టేరు, తోలేటి సత్య రఘు లక్ష్మి 56, వనముపల్లి, చెల్లూరి ఆదిమూర్తి 64, వెలగలేరు వారి స్వగృహానికి వెళ్లి వారి చిత్రపటాలకు పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటిస్తూవారి కుటుంబ సభ్యులను మాజీ మంత్రి రంగనాథరాజు పరామర్శించారు. ఆయన వెంట వైయస్సార్ సిపి పెనుమంట్ర మండలం మాజీ కన్వీనర్, మార్టేరు ఉప సర్పంచ్ కర్రి వేణుబాబు, ఆచంట నియోజకవర్గం యువజన విభాగం అధ్యక్షులు కీర్తి కనకయ్య, ఆయాగ్రామ్ కమిటీ లఅధ్యక్షులు అల్లం బాలసాయిరెడ్డి, చెర్ల సత్యనారాయణ రెడ్డి, ఎంపీటీసీ సభ్యుడు గుడిమెట్ల లక్ష్మణ రెడ్డి,కొవ్వూరు పుత్ర రెడ్డి,అల్లం బుల్లిరెడ్డి,తోలేటి శ్రీనివాస్, పడాల కేశవరెడ్డి,నాగిరెడ్డి,శ్రీనివాసరెడ్డి,సత్తి సత్యనారాయణ రెడ్డి, తాడిపని కుమార్ రెడ్డి,కర్రి సత్యప్రకాష్ రెడ్డి ,కొవ్వూరు మోహన్ రెడ్డి,సత్తి సత్తిరెడ్డి,గుడిమెట్ల పురుషోత్తమ రెడ్డి, నేదురు జీవరత్నం ,దొంగ వెంకన్న, సివంగుల దుర్గారావు, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# సీతారాంపురంలో అక్రమ కట్టడాలు తొలగించండి : హైకోర్టు ఆదేశం



**నరసాపురం రూరల్,మేజర్ న్యూస్:** మండలంలోని సీతారామపురం సౌత్ రాజులపాలెం లో ప్రభుత్వ చెరువు, పోరంబోకు స్థలాన్ని ఆక్రమించి ఓవర్ హెడ్ ట్యాంక్ కింద భాగములో ప్రైవేటు వ్యక్తులు ఏర్పాటుచేసిన దేవతా విగ్రహాలు, సత్తెమ్మ గుడి తొలగింపుపై చట్ట ప్రకారం మూడు నెలల లోపు సత్వర చర్యలు తీసకోవాలని ఆంధ్రప్రదేశ్ హైకోర్టు తీర్పు చెప్పింది. రాజులపాలెం ప్రాంతానికి చెందిన చెరుకూరి మాధవి, చెరుకూరి సత్య వరప్రసాద రాజు అనే పిటిషనర్లు ఏలూరుకు చెందిన ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల హైకోర్టు న్యాయవాది గొట్టుముక్కల రోనాల్డ్ రాజు ద్వారా హైకోర్టులో 30019/24 పిటిషన్ దాఖలు చేశారు.

ఈ పిటిషన్ విచారించిన హైకోర్టు చట్ట ప్రకారం వ్యవహరించి, ప్రభుత్వ పోరంబోకు స్థలములో నిర్మించిన దేవతా మూర్తుల విగ్రహాలు, సత్తెమ్మ గుడి తొలగించాలని ఆదేశాలు జారీ చేసిందని చెరుకూరి సత్యవర ప్రసాదరాజు వెల్లడించారు. ఆదివారంఆయన ఒక ప్రకటన విడుదలచేశారు. సీతారాం పురం సౌత్‌కు చెందిన రాజులపాలెంలో 500 గజాల ప్రభుత్వ పోరంబోకు స్థలాన్ని కొంతమంది ప్రైవేటు వ్యక్తులు ఆక్రమించి వారి స్వార్థం కోసం సత్తెమ్మ గుడిని, నిషేధిత ప్రాంతమైన ఓవర్ హెడ్ ట్యాంక్ కింద భాగంలో దేవతామూర్తుల విగ్రహాలను ఏర్పాటుచేసినిబంధనలకు విరుద్ధంగా మైకులు పెట్టి శబ్ద కాలుష్యంతోపాటు, ట్రాఫిక్‌కు అంతరాయం కలిగే విధంగా ఇబ్బందులకు గురి చేస్తున్నారని పిటిషనర్లు పేర్కొన్నారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వానికి, స్థానిక రెవెన్యూ, పంచాయితీ, ఇరిగేషన్ అధికారులను ప్రతివాదులుగా పేర్కొంటూ దాఖలు చేసిన పిటిషన్ ని విచారించిన ఏపీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ రవి చీమలపాటి వాటిని తొలగించాలని ఈనెల 24వ తేదీన తుది తీర్పు వెలువరించారు.ఈ తీర్పులో ప్రభుత్వ స్థలంలో అక్రమకట్టడాలు ఏర్పాటుచేయడం తగదని,గ్రామపంచాయతీ సెక్రటరీ ప్రైవేటు వ్యక్తులకు అక్రమ కట్టడాలు తొలగించాలంటూ కేవలంషోకాజ్‌నోటీసులు ఇచ్చి చేతులు దులుపుకోవడం సరైన చర్య కాదని, తక్షణమే సత్తెమ్మ గుడి, దేవతామూర్తుల విగ్రహాల తొలగింపునకు చర్యలు తీసుకోవాలని, 3 నెలల లోపు ఈప్రక్రియ పూర్తి చేయాలని న్యాయమూర్తి ఆదేశించారు.కాగా ఈ అంశానికి కొందరు స్వార్థపరులు మతపరమైన రంగు పూసి, అనవసర రాద్ధాంతం చేయడం తగదని, పిటిషనర్లు అయిన తాము కూడా హిందువుల మేనని హైకోర్టులో దాఖలు చేసిన పిటిషన్ లో పేర్కొన్నామని వరప్రసాద రాజు వివరించారు.పర్యావరణ పరిరక్షణ కోసం, స్థానికులకు జరుగుతున్న ఇబ్బందుల వలన మాత్రమే మా కుటుంబ సభ్యులతో కలిసి ఈ పిటిషన్ దాఖలు చేశామని, ఇందులో స్వార్థం, మతపరమైన అంశం ఏమీ లేదని ఆయన వివరించారు.

# శ్రీ మద్ది ఆలయంలో హనుమద్ హోమం




**జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్ :** గుర్వాయి గూడెం గ్రామం నందు శ్రీ మద్ది ఆంజనేయ స్వామి వారి దేవస్థానంలో 'హనుమద్ హోమం' ఆలయ అర్చకులు, వేద పండితులు ఆద్వర్యములో అత్యంత వైభవంగా జరిగింది. ఈ హనుమద్ హోమం కార్యక్రమం నందు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. శ్రీ మద్ది ఆంజనేయ స్వామి వారి సన్నిధిలో ఈ హనుమద్ హోమం ప్రతీ ఆదివారం భక్తులకు ఆర్జిత సేవగా దేవస్థానం వారు నిర్ణయించారు. ఈ హనుమద్ హోమ కార్యక్రమములో ప్రత్యక్షంగా కానీ పరోక్షముగా కానీ పాల్గొన్న వారికి మానసిక,శారీరక ఆరోగ్యం తో పాటు మానసిక ప్రశాంతత కలుగునని, విద్యార్ధులకు లకు విద్యా ప్రాప్తి కలుగునని, కుటుంభ శక్యత, అన్యోన్య దాంపత్యం కలిగి సంతానం కలిగి సర్వత్ర విజయ చేకూరునని విశ్వాసం. కనుక భక్తులు దేవస్థానం నందు ప్రతీ ఆదివారం జరుగు ఈ హనుమద్ హోమం నందు పాల్గొనవలసినదిగా ఆలయ సహాయ కమీషనరు,ఇఓ ఆర్‌వి చందన తెలిపారు.

# పేద ప్రజలకు అండగా నిలవటమే కూటమి ప్రభుత్వ లక్ష్యం




### – ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్

**పెదవేగి,మేజర్ న్యూస్ :** పేదల పక్షాన,న్యాయం పక్షాన, నీతి పక్షాన నిలిచి ప్రజలకు సేవ చేయటానికే నా జీవితం అంకితంఅని దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ అన్నారు.ఆదివారం పెదవేగి మండలం జగన్నాధపురంలోని బెయేర్షబా ప్రార్థన సంఘం 25వ వసంతాల వేడుకలో ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.చింతమనేని ప్రభాకర్‌కి సంఘ స్వాగతం పలికి సంస్థవ్యవస్థాపకులు బ్రదర్ సాల్మన్‌రాజు ఆశీర్వదిస్తూ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం మెమెంటోలను అందజేసి శాలువాలతో సత్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జగన్నాధపురం లోని గ్రామంలో 25 సంవత్సరాల క్రితం బెయేర్షబా ప్రార్థన సంఘాన్ని ఏర్పాటు చేసి ఆధ్యాత్మిక కార్యక్రమాలతో పాటు సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్న బ్రదర్ కే సాల్మన్ రాజుని, సంఘ సభ్యులను విశ్వాసులను ప్రత్యేకంగా అభినందించారు .కూటమి ప్రభుత్వం సిద్ధాంతాలైన పేదవారికి అండగా నిలవడం,నీతి నియమాలతో కూడిన నిజాయితీ పరిపాలన ప్రజలకు అందించడం అనే పార్టీ సిద్ధాంతాలను కట్టుబడి ప్రజలకు సుపరిపాలన అందిస్తున్నామని, కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో అన్ని వర్గాలకు అండగా నిలుస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు, పాస్టర్లు, విశ్వాసులు పాల్గొన్నారు.

# లారీ, ట్రాక్టర్, ఆటో,కార్,ఎలక్ట్రిషియన్ మెకానిక్ వనసమారధన



**చింతలపూడి,మేజర్ న్యూస్ :** పట్టణంలో దుడే సత్యనారాయణ మామిడి తోటలో శ్రీ మహాత్మా గాంధీ ట్రాక్టర్ ఆటో కార్ ఎలక్ట్రిషన్ మెకానిక్ యూనియన్ ఆధ్వర్యంలో మెకానిక్‌ల కార్తీక వన సమారాధన ఉల్లాసంగా జరిగింది. ఈ కార్యక్రమం యూనియన్ ప్రెసిడెంట్ తోట శివ నాగరాజు (నాని) మాట్లాడుతూ మెకానిక్‌లో చింతలపూడి పట్టణంలో ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రస్తుత కూటమి ప్రభుత్వం దృష్టి సారించాలని చింతలపూడి ప్రజలకు ట్రాఫిక్ అంతరాయం లేకుండా ఆటోనగర్ మంజూరు చేయాలని అన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మండల జనసేన నాయకులు చీదరాల మధుబాబు మెకానికులకు కావలసినటు వంటి సకల సౌకర్యాలు ఉమ్మడి కూటమి ప్రభుత్వం సమకూరుస్తుందని యూనియన్ సభ్యులు అందరూ ఐకమత్యంగా ఉంటే మీ అందర్నీ కలుపుకొని రానున్న కాలంలో ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ ఆధ్వర్యంలో అన్ని సమకూరుస్తారని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం సీనియర్ నాయకులు కొత్తపూడి శేషగిరిరావు,పట్టణ టిడిపి అధ్యక్షులు తాటి అప్పారావు, మంచినపల్లి రాఘవేంద్రరావు ,ఫౌండ్రి యూనియన్ ప్రెసిడెంట్ సింగంశెట్టి శివకుమార్, ట్రాక్టర్ అండ్ మెకానిక్ యూనియన్ సెక్రటరీ చిన్నాల రాంబాబు,కోశాధికారి కంకిపాటి రామరాజు, యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

# మాజీ సర్పంచ్ అంగర కుటుంబానికి ఎమ్మెల్యే పితాని పరామర్శ



**పెనుగొండ ,మేజర్ న్యూస్:** పెనుగొండ మండలం వడలి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ అంగర వరప్రసాద్ తల్లి లక్ష్మి కాంతమ్మ ఇటీవల మృతి చెందడంతో ఆదివారం వారి కుటుంబసభ్యులను స్థానిక శాసన సభ్యులు పితాని సత్యనారాయణ పరామర్శించి ధైర్యం చెప్పారు.ఈ కార్యక్రమంలో పెనుగొండ మండల కార్యదర్శి ఉప్పలపాటి చంటి,గ్రామానికి చెందిన ఎన్డీఏ కూటమి పార్టీల నాయకులు పాల్గొన్నారు.

# ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాల సందర్భంగా కరపత్రాల పంపిణీ



**పాలకొల్లు,మేజర్ న్యూస్ :** సేవా రంగంలో ప్రపంచంలోనే అత్యధికశాఖలు కలిగిన ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాల సందర్భంగా పట్టణం లోని 13వ వార్డులో సుమారుగా 200 కుటుంబాలను కలిసి.కరపత్రాలను పంచారు, దేశం కోసం ధర్మం కోసం, కుల మతాలకు అతీతంగా ఆర్ఎస్ఎస్ నిర్వహించే సేవా కార్యక్రమాలను అలాగే ప్రతీ భారతీయ పౌరుడు దేశం పట్ల ,ధర్మం పట్ల నిర్వర్తించవలసిన బాధ్యతలను వివరిస్తూ దానితో పాటుగా ఆర్ఎస్ఎస్ సభ్యత్వం తీసుకోవాల్సిన ఆవశ్యకతను వివరిస్తూ కరపత్రములు అందజేయటమే కాకుండా, ప్రతీ ఇంటికి భరతమాత స్టిక్కర్లు అతికించారు.ఈవిధముగా దేశం కోసం ధర్మం కోసం ఇటువంటి సేవా కార్యక్రమములో పాల్గొనే అవకాశాన్ని చెరుకూరి శ్రీనివాస్ దంపతులకు కలిగించిన పట్టణ ఆర్ఎస్ఎస్ వారికి కృతజ్ఞతలు తెలిపారు,

# సత్య సాయి సంస్థల కార్యక్రమాలు అభినందనీయం

### – శాసనసభ్యులు పత్సమట్ల ధర్మరాజు



**భీమడోలు,మేజర్‌న్యూస్:** సత్య సాయి సేవా సంస్థలు స్వచ్ఛందంగా చేపడుతున్న విద్య,ఆరోగ్య,సేవా కార్యక్రమాలు అభినందనీయమని శాసన సభ్యులు పత్సమట్ల ధర్మరాజు అన్నారు. భీమడోలు కు చెందిన శ్రీ సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో సాయిబాబా శత వర్ష జన్మదినోత్సవ వేడుకల కార్యక్రమాన్ని ఆదివారం భీమడోలులో నిర్వహించారు. ముఖ్యఅతిథిగా శాసనసభ్యులతో పాటు, సేవా సమితి జిల్లా అధ్యక్షులు కానుమిల్లి శశి శేఖర రావు పాల్గొన్నారు. ఉదయం నగర, నామ సంకీర్తనలతో కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. బాలవికాస్ పిల్లలు ప్రదర్శించిన మార్పు నాటిక, నృత్యాలతో కూడిన దశావతారాల కార్యక్రమం, ప్రదర్శించిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు పలువురుని ఆకట్టుకున్నాయి. నారాయణ సేవ పేర పేదలకు దుస్తులు ,ఇతరాల పంపిణీ కార్యక్రమాన్ని శాసనసభ్యులు సభ్యులు ప్రారంభించారు.సమితి చేస్తున్న సేవలను ప్రత్యేకంగా అభినందించారు సత్య సాయి బోధనలు అందరికీ ఆచరణీయమని పేర్కొన్నారు.సాయంత్రం వైద్య, ఆరోగ్యశాఖ ఉమ్మడి తెలుగు రాష్ట్రాల విశ్రాంత కమిషనర్ డాక్టర్ నాగార్జున ఆధ్వర్యంలో సాయిబాబా జన్మదిన కార్యక్రమాలను నిర్వహించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ గిరి, జనసేన పార్టీ నాయకులు పత్తి మదన్, కూటమి నాయకులు యుగంధర్ సమితికి చెందిన వర్ధినీడి వెంకటేశ్వరరావు (సత్య సాయి) పాల్గొన్నారు.

# సిఐటియు అఖిలభారత మహాసభలను జయప్రదం చేయండి





**– రాష్ట్ర ఉపాధ్యక్షులు వి.ఉమామహేశ్వర రావు పిలుపు**

**ఏలూరు,మేజర్ న్యూస్** : డిసెంబర్ 31వ తేదీ నుండి జనవరి 4వ తేదీ వరకు విశాఖ ఉక్కునగరంలో జరిగే అఖిలభారత సిఐటియు 18వ మహాసభలను జయప్రదం చేయాలని కార్మిక వర్గానికి సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు వి.ఉమామహేశ్వరరావు పిలుపునిచ్చారు. ఆదివారం సిఐటియు కార్యాలయంలో జరిగిన సీఐటీయూ ఏలూరు జిల్లా కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రతి మూడు సంవత్సరాలకు ఒకసారి జరిగే సిఐటియు అఖిలభారత మహాసభలు విశాఖ ఉక్కు నగరంలో సిఐటియు 1970 లో ఏర్పడిన తర్వాత తొలిసారిగా నిర్వహిస్తున్నామని అన్నారు.కార్మిక కర్షక ఉద్యోగ సంఘాల నాయకులు దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల నుండి ఈ మహాసభలలో పాల్గొంటారని తెలిపారు.అనేక పోరాటాలతో కార్మిక వర్గం సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దుచేసి ఈ నెల 21వ తేదీ నుండి కేంద్ర ప్రభుత్వం దుర్మార్గంగా అమలు చేస్తున్న 4 లేబర్ కోడ్స్ రద్దు చేసే వరకు సమరశీల పోరాటాలకు కార్యాచరణ రూపొందిస్తుందని తెలిపారు. కార్మిక సంఘాలతో చర్చించకుండా ఏకపక్షంగా అమలు చేస్తున్న 4 లేబర్ కోడ్స్ భేషరతుగా రద్దు చేసే వరకు సిఐటియు కార్మిక వర్గం తరపున పోరాటాలు నిర్వహిస్తుందని, తక్షణమే లేబర్ కోడ్స్ ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

ఈ సమావేశానికి జిల్లా ఉపాధ్యక్షులు జి.రాజు అధ్యక్షత వహించగా డివిస్విడి ప్రసాద్ కార్యదర్శి నివేదికను ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా సిఐటియు 18వ అఖిలభారత మహాసభల వాల్ పోస్టర్స్ ను ఆవిష్కరించారు.ఈసమావేశంలో ఆర్వీఎస్ నారాయణ,పి సూర్యారావు,ఎం నాగమణి, జే గోపి, ఏం. ఇస్సాక్, యర్ర రాంబాబు, కమల, లోకేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## రైతు సంక్షేమానికి ప్రభుత్వం అండ : ఎమ్మెల్యే చింతమనేని



**పెదవేగి,మేజర్ న్యూస్** : రైతన్నల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం అన్నివేళలా అండగా ఉంటుందని దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ అన్నారు. రైతన్న కోసం కార్యక్ర మంలో భాగంగా ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ఆదివా రం పెదవేగి మండలంలోని రాట్నాలకుంట, రాయన్నపాలెం గ్రామాల్లో పర్యటించారు.

అన్నదాత సుఖీభవ – పీఎం కిసాన్ పథకంద్వారా లబ్ధి పొందిన రైతన్నలకు కూటమి ప్రభుత్వం తరపున ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పంపిన అభినందన లేఖలను స్వయంగా రైతులకు అందజేశారు. ఈ సందర్భంగా చింతలనేని మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రైతుల సంక్షేమానికి అన్ని విధాల అండగా నిలుస్తూ వారి అభివృద్ధికి కృషి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట రైతులు కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## చినమల్లంలో ఉచిత వైద్య శిబిరం



**పెనుగొండ,మేజర్ న్యూస్:** ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిధిలో గల వ్యవసాయ కళాశాల రాజమహేంద్రవరం విద్యార్థులు ఆర్.ఎ.డబ్ల్యు.పి.ఎ ప్రోగ్రామ్‌లో భాగంగా మూడవ రోజు చినమల్లం గ్రామ ంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు.ఈ కార్యక్ర మంలో డా.ఎన్.కృష్ణ రెడ్డి ,ఎండి (రేడియాలజీ) పాల్గొని గ్రామంలో వృద్ధులు, మహిళలు,పురుషులకు బీపీ, సుగర్ వంటి పరీక్షలు చేసి వారి సమస్యలకు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచి చిట్టూరి సుబ్రమణ్యం, దాట్ల శ్రీనివాస్ రాజు మరియు స్థానిక ఆశ వర్కర్లు సహాయ సహకారాలు అందించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ కళాశాల ఎన్.ఎస్.ఎస్ ఆఫీసర్ డా.కె.వసంత భాను, ఎన్.వర్ధమాన్ ,డి.సత్యనారాయణ,విద్యార్థులు పాల్గొన్నారు.

# యునైటెడ్ కాపు,కాపు వనిత క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం





**వీరవాసరం,మేజర్ న్యూస్ :** వీరవాసరం యునైటెడ్ కాపు సర్వీస్ క్లబ్ ,కాపు వనిత క్లబ్ ఆధ్వర్యంలో వినయ్ హాస్పిటల్స్ భీమవరం, అంజలి స్కిన్ హాస్పిటల్, హ్యాపీ స్మైల్ డెంటల్ హాస్పిటల్ వారిచే వైద్య శిబిరం వీరవాసరం చుట్టుపక్కల గ్రామాల నుంచి 400 మందిపైగా ప్రజల వైద్య సేవలు వినియోగించుకున్నారు. వైద్యంతోపాటు ఉచిత బిపి, షుగర్, ఈసీజీ పరీక్షలు జరిపినారు.

ప్రజలకు ఉచిత మందులను పంపిణీ చేసినారు. శిబిరం ప్రారంభానికి ముందు కళాపరిషత్,కాపు క్లబ్ అధ్యక్షులు గుండా రామకృష్ణ అధ్యక్షత వహించారు.క్యాంపులో పాల్గొన్న వైద్యులు వాళ్లకు సంబంధించిన విభాగాలను విపులంగా వివరించారు, దీర్ఘకాలిక రోగులు గురించి తీసుకోవాల్సిన జాగ్రత్తలు తగిన సలహాలు విపులంగా వివరించారు .వినాయక హాస్పిటల్, భీమవరం ఎండి సాగిరాజు గజపతిరాజు మాట్లాడుతూ పేదలకు నాణ్యమైన వైద్యం అందిస్తున్నామని చెప్పినారు ఈ కార్యక్రమంలో వినాయక హాస్పిటల్ భీమవరం, అంజలి స్కిన్ హాస్పిటల్, హ్యాపీ స్మైల్ డెంటల్ హాస్పిటల్ వైద్యులు డా బి.లక్ష్మీ కళ్యాణి,పాలకొల్లు యునైటెడ్ కాపు క్లబ్ ఫౌండర్ పాకల రాము, వీరస్వామి వీరవాసరం క్లబ్ వైస్ ప్రెసిడెంట్ గ్రంధి కిషోర్,బృందావనం నాగేంద్ర,ముఖమట్ల దుర్గాప్రసాద్, గుద్దటి స్వామిజీ, సెక్రటరీ కామిశెట్టి విజయలక్ష్మి, కుంచె వేణు, మల్లిపూడి అరుణ,అలంశెట్టి అన్నపూర్ణ, లంకలపల్లి నలిని, గుండా వెంకటరమణ,పాల ఆంజనేయులు, వీరవల్లి చంద్రశేఖర్, కొల్లేపల్లి శ్రీనివాస్ఎంపీటీసీ, వర్దినిధి వెంకటలక్ష్మి ఎంపీటీసీ,వినాయక హాస్పిటల్ క్యాంపు పర్యవేక్షకులు జోయల్ క్రిస్టోఫర్ తదితరులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా వైద్యసేవలు అందించిన డాక్టర్లను సన్మానించారు.

## మానవత సంస్థ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం



**పెదవేగి,మేజర్ న్యూస్:** పెదవేగి మండలం కె కన్నాపురం గ్రామంలో ఆదివారం మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఏలూరు కామినేని హాస్పిటల్ ,శంకర్ నేత్రాలయ హాస్పిటల్స్ సంయుక్తంగా ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరంను మానవతా అడ్వైజరీ బోర్డు డైరెక్టర్, పెదవేగి మండలం తెలుగుదేశం అధ్యక్షులు ఈడుపుగంటి అనిల్ కుమార్, మానవతా అధ్యక్షులు పావులూరిచందర్ లాల్ గాంధీ ప్రారంభించారు. ఈవైద్య శిబిరంలో కామినేని హాస్పిటల్ డాక్టర్ కొడాలి రాంప్రసీన్ వైద్య శిబిరంకు వచ్చిన రోగులకు వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు అందజేశారు. అదేవిధంగా శంకర్ నేత్రాలయ హాస్పిటల్ వారిచే కంటి పరీక్షలు చేసి ఉచితంగా మందులు ఇవ్వడం జరిగింది. ఈ వైద్య శిబిరంలో సుమారు 80 మందికి పైగా పేషంట్లకు ఉచిత వైద్యం అందించారు.ఈ కార్యక్రమంలో మానవతా జిల్లా కార్యవర్గ సభ్యులు నేక్కలపూడి సురేష్ బాబు ,చైర్మన్ గంగాధర ప్రసాద్, డైరెక్టర్లు వంగపండు శ్రీనివాసరావు ,కోలా శ్రీనివాసరావు, విలేజ్ కన్వీనర్ జాదం నరేష్, కార్యవర్గ సభ్యురాలు బొంతు సౌజన్య, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## పోలవరం ప్రాజెక్ట్ వద్ద అదుపుతప్పిన వ్యాన్ : ఒకరు మృతి,పలువురికి గాయాలు







**పోలవరం / పాలకొల్లు ,మేజర్ న్యూస్:** తూర్పుగోదావరి జిల్లా అంగులూరు పోలవరం ప్రాజెక్ట్ పవర్ ప్లాంట్ వద్ద బొలెరో వ్యాన్ అదుపుతప్పి పడిపోవడంతో అక్కడికక్కడే ఒక వ్యక్తి మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. వీరందరూ పాలకొల్లు వద్ద దొడ్డిపట్ల గ్రామం నుండి గండి పోచమ్మ ఆలయానికి ఆదివారం ఉదయం వచ్చినట్లు సమాచారం. ఆ వ్యాన్ లో సుమారు 15 మంది వరకు ఉన్నారని సమాచారం. మిగతా వారికి గాయాలు అయినట్లు తెలిసింది.

మృతి చెందిన వ్యక్తిని పోలవరం ప్రభుత్వాసుపత్రిలో వున్నాడు.క్షతగాత్రులు అభిరాజు పాలెం ఎలమంచిలి మండలం గెద్దాడ వారి పాలెం కు చెందిన వారుగా తెలిసింది.

## తుఫాను హెచ్చరికల నేపథ్యంలో అప్రమత్తమైన రైతులు





**భీమడోలు,మేజర్ న్యూస్:** తుఫాను హెచ్చరికల నేపథ్యంలో భీమడోలు మండలంలో రైతన్నలు ధాన్యం మాసూళ్లు చురుగ్గా సాగుతున్నాయి. మండలంలో ఈఏడాది ఖరీఫ్‌లో సుమారు 12,850 ఎకరాల్లో రైతులు వరిసాగు చేశారు. అధికంగా స్వర్ణ, పీఎల్ వంగడాలను సాగు చేశారు.

ఇటీవల తుఫాను హెచ్చరికల నేపథ్యంలో అప్రమత్తమైన అధికారులు త్వరితగతిన ధాన్యం మిల్లులకు తరలించేందుకు తగిన ఏర్పాట్లు చేశారు. ఇప్పటి వరకు 70శాతం వరి కోతలు పూర్తయ్యాయని అధికారులు తెలిపారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో
# సన్ లైఫ్ హాస్పిటల్‌చే ఉచిత వైద్యశిబిరం





**టి.నరసాపురం,మేజర్‌న్యూస్:** టీ.నరసాపురం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో చింతలపూడి సన్ లైఫ్ హాస్పిటల్ వారిచే ఆదివారం ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. శివాలయం కళ్యాణ మండపంలో ఉదయం 10 గంటల నుండి నిర్వహించిన ఈ శిబిరంలో యువకంటివైద్య నిపుణులు డా.మద్దాల చైతన్య కుమార్,స్త్రీ వైద్య నిపుణులు డా.మద్దాల జ్యోత్స్న,జనరల్ ఫిజిషియన్ డా.మజ్జి రవికుమార్ ,కంటి వైద్య టెక్నీషియన్స్ పాల్గొని దాదాపు 300మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి ఉచితంగా మందులు ఇచ్చారు.అలాగే కళ్లజోళ్లు అవసరమైన వారికి ఉచితంగా కళ్లజోళ్లు ఇస్తున్నారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు లింగారెడ్డి శ్రీనివాస్, సెక్రెటరీ బండ్రెడ్డీ రామకృష్ణ, క్లబ్ సభ్యులు సహకారం అందించారు.

# విజ్ఞాన యాత్రల ద్వారా విద్యార్థులకు విజ్ఞానం అందిస్తున్న కూటమి ప్రభుత్వం





**దెందులూరు/ పెదవేగి,మేజర్ న్యూస్** : విద్యార్థులకు మెరుగైన విద్యా ప్రమాణాలు అందించడంతోపాటు వారికి విజ్ఞాన యాత్రల ద్వారా కూడా మరింత విజ్ఞానాన్ని అందిస్తూ, విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు కూటమి ప్రభుత్వం అన్ని విధాల అండగా నిలుస్తుందని ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తెలిపారు. మండలంలోని కొవ్వలిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్లస్ స్కూల్ విద్యార్థుల విజ్ఞాన యాత్ర బస్సుకు దుగ్గిరాల లోని క్యాంపు కార్యాలయంలోఎమ్మెల్యే చింతమనేని జెండా ఊపి యాత్రను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎన్సిసి విద్యార్థుల నుంచి గౌరవ వందనాన్ని ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ స్వీకరించారు. విజ్ఞాన యాత్ర ద్వారా రాష్ట్రంలోని అమరావతి రాజధానిలోని ప్రాంతాలతో పాటు పలు ముఖ్యమైన ప్రదేశాలను విద్యార్థులు సందర్శించేలాగా ప్రభుత్వం ఏర్పాటు చేయడం జరిగిందని, ఇటువంటి విజ్ఞానం యాత్రలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.. అదేవిధంగా విద్యార్థులంతా క్షేమంగా వెళ్లి యాత్ర పూర్తి చేసుకునీ వచ్చే విధంగా సంబంధిత అధికారులు, ఉపాధ్యాయులు పూర్తి బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. ఈ సందర్భంగా విజ్ఞాన యాత్రకు బయలుదేరే ముందు విద్యార్థులందరికీ దుగ్గిరాల్లోని ఎన్టీఆర్ చింతమనేని జనతా క్యాంటీన్ ఆధ్వర్యంలో అల్పాహార విందును ఏర్పాటు చేశారు.

# ఉపాధి కేంద్రంగా ఏలూరును తీర్చిదిద్దాలి : ఐ.ఎఫ్.టి.యు








**ఏలూరు,మేజర్ న్యూస్ :** జూట్ మిల్లుల స్థాయిలో వేలాదిమందికి ఉపాధి కల్పించే భారీ పరిశ్రమలను ఏలూరులో నెలకొల్పాలని, ముఠా, హమాలీ కార్మికులకు ఉపాధి, భద్రతతో కూడిన నూతన సమగ్ర సంక్షేమ చట్టం చేయాలని, 12వ పి.ఆర్.సిని ప్రకటించి,ఆప్కాస్ కార్మికులనందరిని పర్మినెంట్ చేయాలని,భవన నిర్మాణకార్మికులసంక్షేమబోర్డును పునరుద్ధరించాలని పలు తీర్మానాలను ఐ.ఎఫ్టియు ఏలూరు నగర నిర్మాణ జనరల్ బాడీ సమావేశం నేడు ఆమోదించింది. ఐ.ఎఫ్టియు నగర నిర్మాణ జనరల్ బాడీ సమావేశం యర్రా శ్రీనివాసరావు అధ్యక్షతన స్థానిక మర్చంట్ చాంబర్ కళ్యాణమండపం నందు ఆదివారం జరిగింది. ఈ సమావేశంలో ఐ.ఎఫ్టియు రాష్ట్రసహాయకార్యదర్శి యు.వెంకటేశ్వర రావు(యు.వి) ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక వర్గం, శ్రామిక ప్రజానీకంపై పెద్ద ఎత్తున దాడులు చేస్తున్నాయని అన్నారు. ఐఎఫ్టియు ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా అధ్యక్షులు కె.విరమణ మాట్లాడుతూ ఏలూరు నగరంలో సాధారణ చట్టల కార్మికుల స్థాయి నుండి ఈరోజు అతిపెద్ద కార్మిక సంఘంగా ఐ.ఎఫ్టియు అవతరించిందని, దీని వెనక అనేక మంది నాయకుల కృషి, త్యాగాలు ఉన్నాయని, ధర్మన్న,నెక్కలపూడి రామారావు, ప్రసాదు, పోలారి, రెడ్డి అప్పలనాయుడు లాంటివారి కృషి, పట్టుదలతో ఐ.ఎఫ్టియు అంచెలంచలుగా అనేక రంగాల్లోకి విస్తరించిందని తెలిపారు.సోమయ్య నాయకత్వంలో అనేక సంఘాలు,వందలాది మంది కార్మికులు ఐఎఫ్టియులో చేరడంతో మరింత బలపడిందని తెలిపారు.ఈ సమావేశంలో ఐ.ఎఫ్టియు రాష్ట్ర కమిటీ సభ్యుడు, సీనియర్ నాయకులు కామ్రేడ్ బి.సోమయ్య మాట్లాడారు. అనంతరం ఈ క్రింది వారితో నగర ఐఎఫ్టియు నూతన కమిటీని ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా కాకర్ల అప్పారావు,అధ్యక్షులుగా బి.సోమయ్య,ప్రధాన కార్యదర్శిగా యర్రా శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులుగా డి.వీరినాయుడు,జి.రాంబాబు,లావేటి కృష్ణారావు,లింగమల్లుశ్రీనివాసరావు,కె.విజయలక్ష్మి,సహాయ కార్యదర్శులుగా మంగం అప్పారావు, జి.వెంకటేశ్వర రావుప బాలు, డి.రత్న బాబు, ఎల్.సత్యనారాయణ,కోశాధికారిగా పల్లి గంగరాజు ఆఫీసు బేరర్లు గాను మరో 46 మందితో కూడిన నూతన కమిటీని ఎన్నుకున్నారు.

## ఇవ్వవలసిన సొమ్ములు అడిగినందుకు కత్తితో దాడి : ఎస్ఐకి ఫిర్యాదు



పెదవేగి,మేజర్ న్యూస్: పెదవేగి మండలంలోని నడిపల్లి గ్రామానికి చెందిన దళితుడైన దొండపాటి మహేష్ అనే వ్యక్తి కవ్వ గుంట గ్రామంలో మెడికల్ షాపు నిర్వహిస్తున్నాడు, అదేగ్రామానికి చెందిన మద్రి అనీల్ అనే వ్యక్తి మహేష్‌కి ఇవ్వవలసిన సొమ్ములు అడిగినందుకు ఈ నెల 28వ తేదీన మహేష్ పై కొబ్బరి బొండాల కత్తితో దాడి చేసి హత్యాయత్నానికి పాల్పడిన ఘటన పై ఎమ్ఆర్‌పిఎస్ జిల్లా అధ్యక్షుడు కొత్తపల్లి మురళి నేతృత్వంలో జొన్నకూటి జాన్,చొదిమెల్ల ప్రసాద్, దొండపాటి బాలస్వామి,ఎల్ చంటి మాదిగ తదితరులు ఆదివారం స్పందించారు,దొండపాటి మహేష్ పై హత్యా యత్నానికి పాల్పడిన మద్రి అనీల్ పై ఎస్‌సిఎస్‌టి ఎట్రాసిటీ తోపాటు ,బి ఎన్ ఎస్ 109, హత్యాయత్నం సెక్షన్ కింద కేసు నమోదు చేయాలని,బాధితుడైన దొండపాటి మహేష్ పై పెట్టిన అక్రమ కౌంటర్ కేసు కొట్టివేయాలని,భవిష్యత్‌లో దొండపాటి మహేష్‌కు మద్రి అనీల్ నుండి ఎటువంటి హాని జరగకుండా పోలీసులు రక్షణ కల్పించాలని ఎమ్ఆర్ పి ఎస్ నాయకులు ఆదివారం పెదవేగి ఎస్ఐ కె రామకృష్ణను కలిసి వినతి పత్రాన్ని అందజేశారు.

## అమ్మానాన్న దివ్యాంగుల సేవా సంస్థకు నగేష్ విరాళం

**– స్వచ్ఛందంగా సేకరించిన విరాళాలు 5 వేలు అందజేత**



**జీలుగుమిల్లి,మేజర్ న్యూస్** : జంగారెడ్డిగూడెం అమ్మానాన్న వికలాంగుల సేవా సంస్థకు జంగారెడ్డిగూడెం పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపారస్తులు నగేష్ రూ.5వేలు విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా నగేష్ మాట్లాడుతూ జీలుగుమిల్లి మండలం పాములవారిగూడెం గ్రామానికి చెందిన కూరం ప్రసాద్ తన కుమార్తె పుట్టినరోజు వేడుకను అమ్మానాన్న సేవా సంస్థలో జరుపుకున్న విషయం తెలిసిందే. ప్రసాద్ రామలక్ష్మి దంపతులు వృద్ధులు దివ్యాంగులకు చేసిన సహాయాన్ని సూర్య దినపత్రికలో ప్రచురితం కావడంతో వాటిని చదివిన జంగారెడ్డిగూడెంకి చెందిన ప్రముఖ వ్యాపారస్తులు నగేష్ స్పందించి తన షాపు వద్ద సేకరించిన విరాళాలను అమ్మానాన్న వికలాంగుల సేవా సంస్థకు రూ. 5వేలు విరాళం అందించానని తెలిపారు. తన మిత్రుడు కూరం ప్రసాద్ చేతుల మీదుగా నగదును అందించినట్లు వెల్లడించారు. పత్రికలలో వచ్చిన కథనం తనను ఎంతగానో ఆకర్షించిందని ఈ సందర్భంగా జీలుగుమిల్లి సూర్య దినపత్రికకు,పలు పత్రికలకు పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## మంత్రి పార్థసారథిని కలిసిన గోదావరి సాధన సమితి సభ్యులు



**ఉంగుటూరు,మేజర్‌న్యూస్:** గొల్లగూడెం సీఎం సభ ప్రాంగణం వద్ద రాష్ట్ర గృహ నిర్మాణశాఖ సమాచారశాఖ మంత్రి కొలుసు పార్థసారథి, శాసనసభ్యులు పత్సబట్ల ధర్మరాజు,ఆప్కాబ్ చైర్మన్ గన్ని వీరాంజనేయులు సమక్షంలో ఉమ్మడి జిల్లా పరిషత్ చైర్పర్సన్ ఘంట పద్మశ్రీ ,మాజీ ఎమ్మెల్యే గంట మురళి రామకృష్ణ ప్రోత్సాహంతో మంత్రి పార్థసారథిని కలిసి ఏలూరు జిల్లాకి గోదావరి జిల్లాగా లేదా ఉత్తర గోదావరి జిల్లాగా నామకరణం చేయాలని కోరారు.

ఈ విషయమై గోదావరి సాధన సమితి సభ్యులతో చర్చించి సాధ్యాసాధ్యాలు అడిగితెలుసుకున్నారు.పైన ఉదాహరించిన నాయకులు గోదావరి జిల్లా, లేదా ఉత్తర గోదావరి జిల్లా సమంజసమని వారుకూడా ఏకీభవించారు.వారికి వినతిపత్రం సమర్పించిన నాయకులు రాజన పండు, షేక్ ముస్తఫా,బొబ్బర్ రాజపాల్ కుమార్, పాతూరి అంబేద్కర్,సిటీ కేబుల్ ఎండి పాలపర్తి శ్రీనివాస్,మాజీ జడ్పిటిసి సభ్యులు ముప్పిడి శ్రీనివాస రావు, నిట్టా రామకుమార్ తదితరులు పాల్గొన్నారు